# తిరిగివచ్చిన వసంతం

'కిశోరి'



పడక గదిలో పట్టె మంచంపై మెత్తటి పరుపు మీద తెల్లని మల్లెపూవు వంటి దుప్పటిపై మేను వాల్చిన శ్రీకాంత్‌కు రాత్రి పది గంటలు కావస్తున్నా పడకగది చేరని భార్య శాంతిపై కోపం వచ్చింది అంతలోనే ఆ కోపం కరిగిపోయి జాలి వేస్తోంది వంట తప్ప పైపనంతా పని మనిషిని కూడా లేకుండా చేసి కోడలితో చేయించే అమ్మపైన ఆగ్రహం కూడా కలుగుతుంది కానీ తల్లిని ఏమీ అనలేని అసమర్థుడు ఎందుకంటే తాయారమ్మ నోటికి కొడుకే కాదు భర్త ఇరుగు పొరుగు వారు కూడా జడుస్తారు ఇంటి పనంతా కోడలిచేత చేయించే తాయారమ్మ తన కూతురు రూపను మాత్రం అపురూపంగా చూసుకుంటుంది కాఫీ గ్లాసు నుంచి అన్నం తిన్న కంచం కూడా తీయనిచ్చేదికాదు కోడలు కాపురానికి వచ్చిన మూన్నెళ్ళ నుంచి ఇదంతా చూసీ చూడనట్లు వుండిపోతాడు శ్రీకాంత్ తల్లిపైన ఎంత కోప మొచ్చినా చేసేదేమీ లేక బాధపడేవాడు

పసిమి చాయతో సన్నగా, నాజూగ్గా, అందంగా, విశాలమైన నేత్రాలతో అమాయకమైన ముఖంతో అందమంతా పోతపోసిన విగ్రహంలా వున్న శాంతికి పెళ్ళి చూపులనాడే మనసర్పించేశాడు శ్రీకాంత్ పెళ్ళిలో ఐదు వేలు కట్నం తక్కువైందని, నిదానంగా సర్దుతామని శాంతి తండ్రి కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమిలాడగా ఎంతో రాద్ధాంతం చేసి చివరి కెలాగైతేనేం కొడుకుచేత తాళిబొట్టు కట్టించడానికి ఒప్పుకుంది తాయారమ్మ అది కూడా అయిదువేలూ ఆరు మాసాలలోగా తెచ్చి ఇచ్చే ఒప్పందంపైన ఇవన్నీ చూస్తున్న శ్రీకాంత్‌కు సిగ్గుతో తల కొట్టేసినంత పనైంది కానీ ఆ సమయంలో తనేదైనా కల్పించుకుంటే పెళ్ళి కూడా ఆపించేస్తుంది తల్లి అంతటి మొండి మనిషామె అందుకే తనకు ఎంతో నచ్చిన శాంతిని పోగొట్టుకోవడం ఇష్టంలేక నోరు మూసుకుని వున్నాడు తను

శాంతి కాపురానికి వచ్చిన తర్వాత అతని జీవితం స్వర్గతుల్యమైనా ఆమె మాత్రం పగలంతా చాకిరీతో అలసి రాత్రి అందరూ పడకలు చేరాక, ఆమె పడకగది చేరబోయేసరికి రాత్రి తొమ్మిదిన్నరకు తక్కువకాదు అంట్లు గిన్నెలు కూడా కోడలిచేత రాత్రే తోమించేది తాయారమ్మ పగలంతా పనితోటి అలసిపోయినా రాత్రివేళ భర్త ప్రేమానురాగాల మధ్య పరవశించి పోయేది శాంతి

పనితో అలసి సొలసిన శాంతిని సుకుమారంగా దగ్గరకు తీసుకునేవాడు

శాంతీ! ఇంటెడు చాకిరీ అమ్మ నీచేత చేయిస్తుంటే నా మనసెంతో బాధకు గురౌతుంది కానీ ఆమెకు ఎదురు చెప్పలేని అసహాయుణ్ని అంటూ ఆమె చేతుల్లో ముఖం దాచుకునేవాడు

బాధగా

అతనలా అంటుంటే ఆమె అలసటంతా ఎగిరి

పోయేది అతని నోటికి సున్నితంగా తన చేయి అడ్డుపెడుతూ

అలా అనకండి! అత్తగారి మనస్తత్వం అంత అయినా ఇందులో మీరు బాదపడవలసిందేముంది? మన ఇంటి పని మనం చేసుకుంటున్నాం అంతేకదా అనేది నవ్వుతూ

ఎంత తేలిగ్గా అన్నావు శాంతీ! మా చెల్లాయి యూప కూడా నీయీడుదేగా! దానితో ఒక్క పని కూడా చేయించదు అమ్మ ప్రతి పనీ నీచేతే చేయిస్తుంది ఇది న్యాయమేనంటావా? ఆమె కళ్ళలోకి సూటిగా అడిగేవాడు

అతని మాటలకు తేలిగ్గా నవ్వేసేది శాంతి

ఎవరి బిడ్డలు వారి కపురూపం ఇందులో తప్పేముంది ఇంటి కోడలిగా నాకామాత్రం బాద్యత లేదంటారా? అయినా నేనేమంత కష్టపడి పోవడం లేదు లెండి అంటూ ఆ మాట మార్చివేసేది శాంతి

శాంతి కెంత సహనం! అనుకుని ఆశ్చర్యపోయే వాడు శ్రీకాంత్ ఆమె విశాల మనస్తత్వం సహనం ఆమె అందానికి మరింత మెఋుగులు దిద్దేవి అందుకే శాంతి కాపురానికి వచ్చి మూడు నెలలే అయినా ప్రాణ సమానమైంది శ్రీకాంత్‌కు ఎంత ఆమె అతనికి ప్రాణప్రదమైనా పదిమంది తెల్లవారి అయిదు గంటల వరకే ఆమె సాన్నిద్యం అతనికి లభించేది తెల్లారి అయిదు నుండి మళ్ళీ రాత్రి దాకా అతని కంట బడేదికాదు ఒకవేళ కంటబడినా ఏదో ఒక పనిలో పూర్తిగా నిమగ్నురాలై వుండేది చివరికి భోజనాల వద్ద కూడా అతనికి తల్లే వడ్డించేది తండ్రితో పాటు అతనికేమో భార్య ఆప్యాయంగా కొసరి కొసరి వడ్డిస్తుంటే తినాలని కోరిక కానీ ఆ ముచ్చట తీరేది కాదతనికి తల్లి వాకిట వున్నపుడు కూడ చెల్లెలినే వడ్డించమనే తల్లిపై పీకల దాకా కోపమొచ్చే దతనికి అయినా ఏమనేవాడుకాదు

ఆపీసు నుండి వస్తూ మూడు మూరలు జాజి పూలు తెచ్చేవాడు తలా ఒక మూర పెట్టు కుంటారని జాజిపూలంటే అతనికి ప్రాణం తలనిండా పూలతో బార్య కనిపించాలని అతని ఆరాటం కానీ అతని తల్లి జానెడు దండ మాత్రం కోడలి కిచ్చి మిగిలినవి తల్లీ కూతురు అలంక రించుకునేవారు అది చూసి అతని ప్రాణం వుసూరు మనేది పోనీ తగ్గించి తెస్తే ఇంకా తగ్గించి శాంతికిస్తారేమోనని బయపడి రోజూ మూడు మూరలే తెచ్చేవాడు ఆ రోజు ఆపీసు నుండి వస్తూ చక్కని గులాబీ పూలు కనపడితే మూడు తీసుకు వచ్చాడు అతను ఆపీసు నుండి ఇంటికి వచ్చేసరికి బావమరిది పదహారేళ్ళ ప్రకాశం కనిపించేసరికి ఆనందంతో ఏమిటోయ్ ప్రకాశం! ఇదేనా రావడం? అయినా చెప్పా పెట్టకుండా వచ్చేశావేమిటి? కాలే జీకి స్ట్రైకా? అని అడిగాడు

స్ట్రైక్ కాదు బావా! అమ్మకు ఆరోగ్యం బాగా లేదు అక్కను చూడాలనే అంటుంటే పిలుచుకు రమ్మని నాన్న నన్ను పంపారు అన్నాడు బాదగా ఆ మాటలకు హతాశుడయాడు శ్రీకాంత్

శాంతిని పంపడమే? శాంతిని చూడకుండా తను వుండలేని స్థితికి వచ్చాడు అందుకే ప్రకాశం శాంతిని పిలుచుకెడతానంటే అతనికి ఎదల్లో ముల్లు గుచ్చుకున్నట్లయింది కానీ అంతలోనే అత్తగారికి బాగా లేదని గుర్తుకు వచ్చి బాద కలిగింది ఎంతైనా శాంతిని కన్నతల్లి శాంతికి మాత్రం చూడాలని వుండదూ! అని ఆలోచిస్తున్న శ్రీకాంత్


ఏం బావా! మాట్లాడవు? అక్కను పంపవా? అని దీనంగా అడిగాడు

మాట్లాడేందు కేముంది? పిలుచు కెడుదువు గానిలే అన్నాడు శ్రీకాంత్

మరి అత్తమ్మ పంపనంటున్నారు అతని కళ్ళల్లో అక్కను పంపనన్నందుకు తీలగా బాధ కదులాడింది

అమ్మకు నే చెపుతాలే నీవేం బాధపడకు అని అన్నాడే కానీ తల్లి నెలా ఒప్పించాలో బోధ పల్లే దతనికి బావమరది ముందు తన పెద్దరికం నిలబెట్టుకోడానికి డంబంగా చెప్పేశాడు

వంటింట్లో తల్లి వంట ప్రయత్నం చేస్తుంటే శాంతి కూరలు తరిగి పెడుతుంది తల వంచుకుని తరుగుతున్న ఆమె ముఖం చూడడానికి ప్రయ త్నించాడు కానీ ఆమె వంచిన తల ఎత్తలేదు తన రాకను గమనించి తన వైపు చూస్తుందన్న అతని ఆశ నిరాశ అయింది భోజనాలయిన తరువాత బావమరిదితో కాసేపు కబుర్లు చెప్పి తొమ్మిదిన్నర కంతా పడక గది చేరి శాంతి కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు పదిన్నర కావస్తుండగా మంచి నీళ్ల చెంబుతో గదిలోకి వచ్చి టేబుల్ పైనపెట్టి, అలాగే వంచుకుని నిలబడిపోయింది




ఆమె రాకతో అతని కోపం మంచులా కరిగి పోయింది అదేమిటి శాంతీ! అలా నిలబడి పోయావు? ఇలారా! అంటూ ఆహ్వానించాడు పడక పైకి

కానీ ఆమె కదలక తల వంచుకుని అలాగే నిలబడి పోయింది టేబుల్ క్లాత్ అంచులు సవరిస్తూ

ఏమిటి శాంతీ! కోపం వచ్చిందా? అంటూ లేచి ఆమె చెంత కెళ్ళాడు ఎడమ చేతో ఆమెను చుట్టివేసి, కుడి చేతో చుబుకం బట్టి తన వైపు తిప్పుకున్నాడు ఆమె ముఖాన్ని

శాంతి కళ్ళ నిండా నీళ్ళు అవి బయటకు రాకుండా శత విదాలా ప్రయత్నిస్తున్నట్లు క్రింది పెదవి ముని పంటితో నొక్కి పట్టింది

అది చూసి కలవర పడ్డాడు శ్రీకాంత్

శాంతీ! ఏమైందీ? ఆదుర్దాగా అడుగుతూ ఆమెను హృదయానికి చేర్చుకున్నాడు

ఆమెకు ముఖం వెల్లువలా పొంగి ఇక ఆ కన్నీళ్లను ఆపలేక అతని గుండెలకు మరింతగా హత్తుకుపోయింది

ఏమిటి శాంతీ! చెప్పవూ? ఆందోళనగా అడు గుతూ ఆమెను నెమ్మదిగా నడిపించి మంచం వద్దకు తీసుకెళ్ళాడు

ఆమె వెక్కి వెక్కి ఏడ్చిందే గాని ఏమీ చెప్పలేక పోయింది ఆమె ఏడుపు అతన్ని మరింతగా బాధ కలిగించింది

చెప్పు శాంతీ! ఏమైందీ? మీ అమ్మగారి ఆరోగ్యం బాగా లేదనేనా? చెప్పు నేను అమ్మకు చెపుతాను వెళ్ళువు గానీలే వూరుకో లాలనగా అంటూ ఆమె తలపై చేయి వేసి నిమరసాగాడు అయిదు నిముషాలకుగాని మామూలు మనిషి కాలేక పోయింది శాంతి

అతను మళ్ళీ అడిగాడు ఎందు కేడ్చావని?

ఏమీ లేదన్నట్లుగా తల తిప్పింది

కాదు చెప్పు ఏం జరిగిందో? అమ్మ నిన్నేమైనా అందా? చెప్పు శాంతీ! చెప్పకుంటే నా పైన ఒట్టు అన్నాడు ఎలాగైనా ఆమె నుండి సమాదానం రాబట్టాలని బలమైన కారణం లేందే ఆమె అంతగా ఏడవదని అతనికి తెలుసు

అతను ఒట్టు పెట్టుకోగానే ఆమెకు చెప్పక తప్పలేదు కాలం ఎంతగా మారుతున్నా ఒట్టంటే చాలా మందికి బయం ఒట్టు అనగానే నిజం చెప్పేస్తారు అలాటి వారిలో శాంతి ఒకటి అని గ్రహించిన శ్రీకాంత్ ఒట్టు పెట్టుకున్నాడు

ఆ రోజు సాయంత్రం ప్రకాశం రాగానే జరిగిన సంఘటన ఆమె కళ్ళ ముందు మెదిలింది

★ ★ ★ ★ ★

ప్రకాశం తల్లికి బాగా లేదని అక్కను పిలుచు కెళదామని వూరి నుండి వచ్చాడు అతను కాళ్ళు కడుక్కొని రాగానే

ఏం నాయనా! అందరూ బాగున్నారా? అని అడిగింది తాయారమ్మ

ఆ బాగున్నారు అత్తమ్మా! కాని అమ్మ కీమధ్య ఆరోగ్యం బాగా లేదు అక్కయ్యను చూడా లంటుంది మిమ్మల్నడిగి అక్కయ్యను పిలు చుకు రమ్మని పంపారు నాన్న అన్నాడు చిన్నగా

# తిరిగి వచ్చిన వసంతం

ఆ మాటలకు గయ్యిమని లేచింది తాయారమ్మ

ఏమిటేమిటీ? పిలుచుకు రమ్మని పంపారా మీ అక్కయ్యనూ? మాకు ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చాకే మీ అక్కను మీ యింటికి పంపేది అందాకా పంపేది లేదు పెళ్ళప్పుడు కట్నం మొత్తం పాతిక వేలంటే ఏదో పిల్ల బాగుంది కదా! అని ఒప్పుకున్నాం కానీ ముష్టి పాతిక వేలేం ఖర్మ! ముప్పై వేలిస్తామని వచ్చారు అది కాదని మీ సంబందం ఖాయం చేసుకున్నాం తీరా పెళ్ళప్పుడు అయిదు వేలు తక్కువిచ్చారు త్వరగా ఇస్తామంటే ఏదో లెమ్మని ఒప్పుకున్నాం మీ అక్క కాపురానికి వచ్చి మూణ్ణెళ్ళయినా డబ్బు గురించి ఎక్కడ మేము అడుగుతామోనని తిరిగి చూశ్తే దు మీ నాన్న ఇప్పుడు నిన్ను పంపారా? చాకిరీ కోసం పిలుచుకుని రమ్మని? అంటూ పసివాడని చూడకుండా దులిపి వేసింది తాయారమ్మ

చాకిరీ కోసం పిల్చుకు రమ్మనలేదు నాన్న అమ్మ అక్కను చూడాలని కలవరిస్తుంటే అంటూ అత్తగారి మాటలకు ఆ పసి మనసు గాయపడగా నసిగాడు

అవునవును మీ అక్కను చూడాలని ఎందు కుండదూ? మా కివ్వాల్సిన డబ్బు మా కిచ్చేస్తే మీ అక్కను పంపమన్నామా? అంటూ దీర్ఘం తీసింది

నాన్నగారు మీ డబ్బు ఇవ్వాలనే అనుకున్నారు అత్తమ్మా అప్పు కోసం చాలా చోట్ల ప్రయత్నించారు కానీ ఎక్కడా అప్పు దిక్కలేదు అందునా అమ్మకు ఆరోగ్యం బాగాలేక మందులకే ఐదు వందల దాకా ఇక్కడా అక్కడా బాకీలు చేశారు మీ డబ్బు త్వరలో ఇస్తా మని చెప్పమన్నాడు నాన్న

ఏమిటేమిటీ? మీ అమ్మగారి మందులకైతే అప్పు పుడుతుంది మా కివ్వాల్సిన డబ్బుకు మాత్రం అప్పు పుట్టదు బలేగా మాట్లాడుతున్నావురా అబ్బాయ్! అయినా ఆ డబ్బు ఇచ్చేదాకా మీ అక్కను పంపమని ఖచ్చితంగా చెప్పేశాముగా! మళ్ళి ఏ ముఖం పెట్టుకుని పంపారు నిన్ను

తలుపు మాటున నిలబడి వింటున్న శాంతికి మనసుకు బాణాల్లా తగిలాయా మాటలు ప్రకాశం అత్తగారితో మాట్లాడుతుంటే చిన్నవాడు దురుసుగా ఏమైనా అంటాడేమోనని బయపడి తలుపు చాటే నిలబడిపోయింది శాంతి అత గారి మాటలకు ప్రకాశం మనసు కూడా గాయపడింది అక్కను చూడాలనే ఆత్రంతో నాన్న పొమ్మనగానే వచ్చాడు గాని రాక్షస లాటి అత గారిని తలచుకుంటే మాత్రం బయం వేసింది అక్కను చూడక చాలా


## రు. 1,00,000 వరకు బహుమతులు

# గెలవండి

**Specimen Total : 42**

| | | |
|---|---|---|
| 13 | 18 | 11 |
| 12 | 14 | 16 |
| 17 | 10 | 15 |

మొదటి బహుమతి : వెస్పా స్కూటర్, కలర్ టి. వి., ఫ్రిజ, లేక వి.సి.ఆర్. కన్సొలేషన్ బహుమతులు : అధునాతన జపాన్ మోడల్ నేషనల్ టూ–ఇన్–ఒన్, రు. 700/-. మీరు రు. 175/- లకే పరస్పర ప్రయోజనం పధకం (చెయిన్ స్కీము) ద్వారా మీరు పొందగ్గలరు.

పై తెలిపిన నమూనాలో 9 ఖాళీ గదులను పోస్టుకార్డుపై తయారుచేయండి 9 నుండి 17 వరకు అంకెలను ఉపయోగించి పై గళ్లను నిలువుగా అడ్డంగా మూలలుగా ఎటు కూడినా 39 వచ్చేటట్లు నింపండి ఒక అంకెను ఒకసారి మాత్రమే వుపయోగించవలెను. ఎంట్రీలు 15 రోజుల లోపున అందవలెను. 1 నుండి 101 ఎంట్రీలకు ఉలన్ సూట్లు బహుమతిగా ఇవ్వబడును.

NERMA TRADERS (AS-24)
Post Box No. 9455, DELHI-110 051.





నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేక పోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టు ద్వారా చికిత్స కలదు

**"క్యాంపులు"** : ప్రతి ఆదివారం **'భీమవరం'** షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో **'రాజమండ్రి'** **హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.**

## డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,
పార్కురోడ్, గుడివాడ - 521301
ఫోన్స్ : 522 & 540

ఏళ్ళినట్లనిపించి నాన్న వెళ్ళమనగానే ఒప్పుకున్నాడు తను ఇప్పుడు అత్త గారి మాటలు వింటుంటే "ఎందుకు వచ్చానా?" అని బాధ పడసాగాడు అయినా మొండిగా మళ్ళీ అడిగాడు

"అయితే అక్కను పంపరా అత్తమ్మా?" అని

"పంపను గాక పంపను ఖచ్చితంగా చెప్పిందావిడ

ఆమె అంత ఖచ్చితంగా చెప్పేసరికి "ఒట్టి డబ్బు మనుషులు" అనుకుంటూ వెంటనే వెళ్ళిపోతానని అక్కతో చెప్పాడు లోనికి వెళ్ళి బాధగా కోపంగా

"వద్దు నాన్నా! మీ బావగారు వచ్చిన తర్వాత రాత్రి నేనడుగుతాలే ఆయనను రేపు వెళ్దాము అత్తమ్మ తీరే అంత నీవు బాధపడకు" అంటూ తమ్ముణ్ణి ఓదార్చింది శాంతి

తమ్ముణ్ణయితే ఓదార్చగలిగింది గానీ భర్త మాట ఆ యింట్లో చెల్లదని ఆమెకూ తెలుసు అత్తగారు ఇందాక తమ్ముడితో అన్నమాటలకు ఆమె తల గిర్రున తిరిగినంత పనైంది మరీ ఇంతగా డబ్బు మనిషి అనుకోలేదు తను నోటి దురుసు మనిషి మాత్రమే అనుకొంది ఇప్పుడు ఆవిడ మాటలు వింటుంటే చాలా బాధ కలిగింది ఆవిడ మాటలకు నొచ్చుకుని "పూరెళ్ళాన్న" తమ్ముని కి నచ్చచెప్ప డానికి ఆ మాటలు అంది కానీ ఆ మాటలు ముందు గదిలో వున్న అత్తగారు వింటారన్న మాట మరిచిపోయింది

"ఏమిటీ అన్నావ్? నా మాటను కాదని వాడిని అడుగుతావా? నా మాటకంత విలువ లేదనుకున్నావా నా యింట్లో?" నా తీరే అంత అని ఆ కుర్రాడితో అంటావా? నా తీరేం చూశావే నువ్వు? నిన్నేదో రాచి రంపాన పెడుతున్నట్లు మాట్లాడుతున్నావే? అమ్మో!అమ్మో! ఇంకేముంది? ఏదో ముంగిలాగా ఎవరితోనూ మాట్లాడకుండా వుంటే అమాయకురాలివే అనుకున్నాను ఎంత లేసి మాటలన్నావే? పైగా నా కొడుకు నడిగి వెళ్తావా?వాడు నీకు మొగుడైతే కావచ్చుగానీ నాకు కొడుకని నే గీచిన గీటు దాటడని మర్చిపోకు నీ కులుకూ, వగలూ చూపి వాడిని వల్లో వేసుకుందామని చూస్తున్నావేమో? అదంతా కుదరదు మీ నాన్న ఆ ఐదు వేలూ ఇచ్చేదాకా నీవా యింటి గడప త్రొక్కడానికి వీల్లేదు బిడ్డ కావాలనుకునే వాళ్ళయితే డబ్బు ఇచ్చి నిన్ను తీసికెళ్ళమని చెప్పి పంపు నీ తమ్ముడితో అంతేగానీ అమ్మకు బాగా లేదనీ, అయ్యకు బాగాలేదనీ అంటే జాలి తలచి పంపే జాలి గుండెలు ఇక్కడెవరికీ లేవని చెప్పి పంపు" అంటూ ఖంకెలు వేసింది

అత్తగారి మాటలకు హతాశురాలై గుడ్ల నీరు కుక్కుకుంటూ అవతలి గదిలో కెళ్ళిపోయింది శాంతి ఇదంతా చూస్తున్న ప్రకాశానికి మనసు కలిచి వేసినట్లయింది తను చిన్నవాడు ఏదీ మాట్లాడలేక ముందు గదిలోకి వెళ్ళిపోయాడు

* * * * *

శాంతి చెప్పిందంతా విన్న శ్రీకాంత్ నిట్టూర్చాడు ఆమె తల నిమురుతు

"శాంతీ! అమ్మ మాటలకు నీవు బాధపడకు ఆమె ఒక చాదస్తపు మనిషి డబ్బుకే ఈ ప్రపంచంలో విలువ వుందనుకుంటుంది కానీ, ఆప్యాయత, ఆదరణకు విలువ నివ్వదు దీనికేమైనా పరిష్కార మార్గం నేనాలోచిస్తాను నీ విలా బాధ పడుతూ కూర్చుంటే నా మనసెంత వేదన పడుతుందో తెలుసా? నేను నిన్నేమైనా అంటే నీవు బాదపడాలి కానీ అమ్మ మాటలు పట్టించుకోకు" అంటు ప్రేమగా ఓదార్చాడు భార్యను

అతని ప్రేమతో, లాలనతో తన బాధనంతా మరిచిపోయింది శాంతి నిజమే మరి అతనేదైనా అంటే తను బాద పడాలి కానీ మిగిలినవారితో నాకేమి పని? ఇంత సహృదయుడూ, ప్రేమమూర్తి అయిన భర్త లభించడం నా అదృష్టం అనుకుంటూ ప్రశాంతంగా, నిశ్చింతగా అతని ఎదపై తలవాల్చి నిద్రపోయింది

చాలాసేపు శాంతినే చూస్తూ ఆలోచనలో పడిపోయాడు చాలాసేపు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాక మనసు తేలికైందతనికి 'రేపు అలా చేయాలి" అనుకుంటూ శాంతిని సరిగా పడుకోబెట్టి లైట్ ఆఫ్ చేసి బెడ్‌లైట్ వేసి పడుకున్నాడు ప్రశాంతంగా నిద్రపోతున్న భార్యను దగ్గరకు లాక్కుని

* * * * * *

మర్నాడు ఉదయం ఆఫీసు కెళ్ళే ముందు డైనింగ్ టేబుల్ ముందు భోజనానికి కూర్చున్న శ్రీకాంత్

"అమ్మా!" అని ఆప్యాయంగా పిలిచాడు వడ్డిస్తున్న తల్లిని

"ఏం బాబూ " అని అడిగింది ప్రేమగా, కొడుకు వంక చూసింది కంచంలో అన్నం పెడుతూ

శాంతిని ప్ర కాశంతో పంపేద్దామిరోజు" అన్నాడు అన్నంలో కూర కలుపుకుంటూ

అందాకా ప్రశాంతంగా వుండిన తాయారమ్మ ఆ మాటలకు రుద్రకాళి అయి కొడుకు వంక తీక్షణంగా చూస్తూ

"ఏరోయ్? రాత్రి బాగా తలకెక్కించిందే అది నీకు ఫర్వాలేదు ఏమో అనుకున్నాను" అంది

"అది కాదమ్మా

ఏది కాదురా? " తీక్షణంగా అడిగిందది

"నే చెప్పేది సాంతం వింటావా?" వినవా?" అన్నంలో అలాగే చేయి వుంచి తల్లి ముఖంలోకి చూస్తూ అడిగాడు

"ఏమిటో చెప్పు?" ఎంత శాంతంగా మాట్లాడా లనుకున్నా ఆమె గొంతులో కోపం ధ్వనిస్తూనే వుంది

శాంతిని ఇప్పుడు పంపేస్తూ మనకివ్వాల్సిన డబ్బు ఇచ్చేదాకామన ఇంటికి రావద్దంటే అప్పుడు చచ్చినట్లు తెచ్చిస్తారు పెళ్ళయిన ఆడపిల్లను ఎన్నాళ్ళని పుట్టింట్లో వుంచుకుంటారు? ఇరుగు పొరుగుల మాటలు భరించలేకనైనా వాళ్ళ నాన్న మనకివ్వాల్సిన డబ్బు తెచ్చిస్తారు ఏమంటావ్? అన్నాడు "నా అయిడియా ఎలా వుంది?" అన్నట్లుగా తల్లివైపు చూస్తూ

ఆ మాటలకు తాయారమ్మ కళ్ళలో తళుక్కున మెరుపు మెరిసింది ఆనందం తాండవించింది

"మా నాయనే! ఎంత బాగా ఆలోచించావురా?" అంటూ కొడుకు తలను రెండు చేతులతో నిమిరి మెటికలు విరుచుకుంది

"నిజమే నీవన్నట్లు ఎంత కాలమని పుట్టింట్లో ఆడపిల్లను పెట్టుకుంటారు? అప్పో సొప్పో చేసి ఆ డబ్బు తెచ్చిస్తారు నాకీ ఆలోచనే రాలేదు ఎంత బాగా ఆలోచిస్తావురా నాయనా! నీవు నా



# తిరిగి వచ్చిన వసంతం

కొడుకువనిపించుకున్నావు దాని మాయలో పడేసుకుందామనుకుంటుందది నిన్ను" అంటూ ప్రేమగా కొడుకు వంక చూసి పెరుగు మరింతగా వడ్డిస్తూ

తల్లి ఒప్పుకోవడం చూసి అమ్మయ్య' అని నిట్టూర్చాడు శ్రీకాంత్ మనసులో వంటింట్లో నుంచి ఈ సంభాషణ అంతా విన్న శాంతి అవాక్కయింది

ఎంత నయగారాలు? తన భర్త ఎంతో సహృదయుడని, తనను అర్థం చేసుకున్నాడని, తన తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి తెలిసినవాడనీ ఇలా ఎన్నో ఎన్నెన్నో వూహించుకుందితన మనసులో కానీ ఇలా అతనుకూడా డబ్బు మనిషని అనుకోలేదు

హు ఎంతైనా ఆ తల్లి బిడ్డేకదా ఈయన అంతకన్నా పెద్ద బుద్ధులు ఎక్కడనుండి వస్తాయి? ఏదో తన శారీరక వాంఛలు తీర్చుకోవడానికి నయగారాలు పలికాడు తనవద్ద అదంతా నిజమేనని ఎంతో ప్రేమను పెంచుకొంది తను అతనున్నాడన్న ధైర్యంతో రాత్రినుండి ఈ క్షణం దాకా మనసెంతో తేలిగ్గా వుంచుకుంది కానీ ఈ క్షణం అతని మాటలు వింటుంటే అథఃపాతాళానికి కృంగిపోతున్నట్టనిపించింది అతనంటే ఇంతవరకు వున్న పేమ స్థానే కోపం, బాధా కలిగాయామెకు

ఈ రోజుతో ఈ యింటితో బంధం తనకు తెగి పోతుంది తన తండ్రి ఆర్థిక పరిస్థితి ఏమిటో తనకు తెలుసు తన పెళ్ళికి చేసిన అప్పే తలకు మించినంత వుంది మళ్ళీ అయిదువేలు అప్పు పుట్టటమంటే మాటలు కాదు తన పెళ్ళి అయిపోయాక నిదానంగా తీరుస్తామని చెప్పి వప్పించవచ్చునుకున్నాడు తనతండ్రి కానీ పెళ్ళి పీటల మీదనే డబ్బు గురించి గొడవ పెట్టింది అత్తగారు ఆ క్షణాన ఆరు నెలల్లో

సర్దుతామని చెప్పాడేగాని అది తన కసాధ్యమని తెలుసు నాన్నకు ఈ విషయమంతా పెళ్ళి కాగానే పూసగుచ్చినట్టు చెప్పింది భర్తకు అమ్మావాళ్ళు డబ్బు గురించి అడిగినప్పుడు చూసుకోవచ్చులెమ్మన్నాడతను క్రమంగా ఆ విషయమే మరిచాడతను అప్పుడప్పుడు అత్తగారు మాత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గొణుగుతుంది అది చెప్పి బర్త మనసు చిన్నబుచ్చడ మిష్టం లేక మౌనంగా వుండి పోయింది తను ప్రత్యక్షంగా అత్తగారు డబ్బు గురించి అడిగినపుడు చూసుకోవచ్చుననుకుంది ఇంతలో తమ్ముడు రావడం ఇలా జరగడం అతను రాత్రి తనతో అలా చెప్పి ఇప్పుడు తల్లితో ఇలా చెప్పడంతో ఆమె తల గిర్రున తిరిగినట్టయింది కానీ, ఇంత జరిగాక ఆయనే తనను పంపమని చెప్పాక తను మాత్రం ఇక్కడ ఎందుకుండాలి? పుట్టింటికెళ్ళిపోతుంది మళ్ళీ ఈ గడప త్రొక్కదు ఒకవేళ నాన్న అప్పు తెస్తానెలాగైనా అని అన్నా తను ఒప్పుకోదు వద్దని చెబుతుంది అంతేకాదు తను వాళ్ళకు బరువుగా వుండకూడదు తను ఇంటర్ పూర్తిచేసింది కాబట్టి టీచర్ ట్రైనింగ్‌కెళుతుంది ట్రైనింగ్ అయిపోయిన ప్రైవేటు స్కూళ్ళలో నైనా వుద్యోగం సంపాదించి తన కాళ్ళ మీద తను నిలబడుతుంది పూర్తిగా కాకపోయినా ఆర్థికంగా కాస్తయినా తల్లిదండ్రులకు సహాయపడుతుంది అంతే అలాగే చేయాలి అని గట్టిగా నిర్ణయించుకుంది మనసులో శాంతి

*  *  *  *  *

ఆ రోజు సాయంత్రం మూడున్నర గంటలకంతా స్టేషన్‌కు చేరుకున్నారు శాంతి, ప్రకాశం, శాంతి మామగారు అనంతరామయ్య మూడున్నరకు బండి వచ్చేది అందుకని దూరంగాచెట్టు కింద సిమెంటు బెంచీమీద కూర్చోబెట్టారు అనంతరామయ్య కోడల్ని, ప్రకాశాన్ని ఆయన టికెట్ తీసుకురావడానికి బుకింగ్ వద్దకు వెళ్ళాడు ఇంకా టిక్కెట్లిచ్చే టైం కాలేదంటే ఎవరితోనో మాట్లాడుతూ అక్కడే నిలుచుండిపోయా రాయన

గంభీరంగా కూర్చున్న అక్కను పలుకరించాలంటేనే భయం వేసింది ప్రకాశానికి అందుకే దిక్కులు చూస్తూ మౌనంగా వుండిపోయాడు శ్రీకాంత్ స్టేషన్‌కు కూడా రానందుకు బాధ పడసాగింది శాంతి మధ్యాహ్నం రెండు గంటలకు భోజనానికి కూడా రాలేదతను శాంతి మనసంతా చేదుతిన్నట్టయింది ఏమైనా యీ మూడు నెలలూ అతని ప్రేమ, అతని సహచర్యం తన మనసుకెంతో తృప్తిని ఆనందాన్ని కలిగించాయి యీ రోజు వుదయం డైనింగ్ టేబుల్ వద్ద తల్లీ కొడుకుల సంభాషణ వినకపోయి వుంటే, కనీసం ఆ మాట తన బర్త కాక మామగారు అని వుంటే తనకింత బాధ అనిపించేది కాదు ఆ మాట తన భర్త నోటి వెంట వినటంతో ఆమెకు ప్రపంచమే తల క్రిందులైనట్టనిపించింది ఇన్ని రోజుల అతని ప్రేమ నటన మాత్రమే అని గ్రహించింది కానీ కానీ మనసు పొరలలో ఏ మూలనో అతనిది నటన కాదని యదార్థమైన ప్రేమేనని అనిపిస్తుంది తను స్వయంగా తన చెవులారా విన్నది కనుక ఆ యదార్థాన్ని అంగీకరించడం లేదామె మనసు

ఇంతలో ఆమె ఆలోచనల కంతరాయం కలిగిస్తూ బండి వచ్చే సూచనగా బెల్లు కొట్టారు ఇంకా శ్రీకాంత్ వస్తాడేమోనన్న ఆశతో నలుదిక్కులా చూస్తూ లేచి నిలబడింది బండి వచ్చి ఫ్లాట్‌ఫారం మీద ఆగింది ఆమె ఆశ నిరాశే అయ్యింది అనంతరామయ్యగారు పరుగున వచ్చి వారిని పిలుచుకెళ్ళి సీటు చూసి ఎక్కించాడో పెట్టెలోకి కిటికీ వద్ద కూర్చున్న శాంతికి చివరిసారిగాకూడా భర్తను చూడకుండా వెడుతున్నందుకు బాధా, దుఃఖం రెండూ కలిగాయి తిరిగి తను ఈ వూరు రాదు ఇక అతన్ని చూసే ఆశకూడా లేదు ఈ మూడు నెలలూ తన సంసార జీవితం పూచిన వసంతంలా కళకళలాడింది అనుకోకుండా తన జీవితంలో శిశిరం ప్రవేశించింది ఇక మిగిలిన తన జీవితం మోడులా గడవాలిసిందే ఈ మూడు నెలలూ మధుర స్వప్నంలా గుండెల్లో భద్రంగా దాచుకుంటుంది ఇలా అనకుంటున్న ఆమెకు అంతలోనే రోషం కూడా వచ్చింది అంత నంగనాచిలా మాట్లాడిన భర్త కోసం తను మాత్రం ఎందుకు బాధ పడాలి?

ఇలా పరిపరి విధాల ఆలోచిస్తున్న ఆమె మనసు ఒకవైపు బాధతో, మరోవైపు రోషంతో నిండిపోయి కళ్ళ నుంచి అశ్రువుల రూపంలో దుమకబోతుండగా బలవంతంగా నిగ్రహించుకుంటున్న శాంతికి

శాంతీ! అంటూ ఆప్యాయంగా పిలిచిన పిలుపుకు వులికిపడి చూసింది అప్పటికే పరుగెత్తుకుంటూ కంపార్టుమెంటును చేరబోతున్న శ్రీకాంత్‌తో

అదేమిట్రా నేను లేనూ వాళ్ళను బండెక్కించే దానికి? ఆఫీసు నుండి పని వదులుకుని వచ్చావా? అంటున్న తండ్రి మాటలు వినిపించుకునే స్థితిలో లేడతను

శాంతీ! మీరింకా స్టేషన్‌కు వెళ్ళి వుండరేమోనని ఇంటికి వెళితే అప్పటికే మీరు వెళ్ళిపోయారు ఇదిగో ఈ వారం ఆంధ్రసచిత్రవారపత్రిక వచ్చింది నీ అభిమాన రచయిత్రి సీరియల్ మిస్ అవుతావేమోనని పట్టుకొచ్చాను అంటూ ఆ వారం ఆంధ్రసచిత్ర వార పత్రికను కిటికీలో నుండి ఆమె వడిలో వుంచాడు

శాంతి అమితమైన ఆశ్చర్యానందాలతో అతని వైపే చూస్తుండి పోయింది గానీ ఏమీ మాట్లాడలేక పోయింది

ఇంతలో రైలు కూత వేసి బయలుదేరింది

అతని కళ్ళల్లో తను వెళుతున్న బాధ స్పష్టంగా కనిపించింది శాంతికి కదిలి వెళ్తున్న రైలులోని శాంతినే చూస్తూ వడివడిగా నడుస్తున్న శ్రీకాంత్ రైలు వేగాన్ని పుంజుకోవడంతో చేయి వూపుతూ నిలబడిపోయాడు

స్టేషన్ కనుమరుగవగానే కాస్త తేలిక పడ్డ మనసుతో, వడిలోని పుస్తకాన్ని చేతిలోకి తీసుకుంది పుస్తకం మధ్యలో ఏదో పెట్టినట్టుగా ఎత్తుగా కనిపించి పుస్తకం విడదీసి చూసింది మధ్యలో కవరు కనిపించగానే ఆత్రంగా కవరు చింపింది కవర్లులో వంద రూపాయల నోట్లు, ఉత్తరం కనపడగానే దిగ్భ్రాంతురాలై డబ్బు కవరులోనే వుంచి, ఆ పుస్తకంలోనే పెట్టి వడిలో వుంచుకుని ఆత్రంగా ఉత్తరం మడత విప్పింది

ప్రియాతి ప్రియమైన నా శాంతీ!

ఆ సంబోధన చదువగానే అందాకా శోక పరితప్తమైన మనసు ఒకింత సేద దీరింది ఆత్రంగా మళ్ళీ చదువడం మొదలుపెట్టింది

రాత్రి నీవు చెప్పిన విషయాలు విన్న తరువాత నా మనసెంతో మధనపడింది నీవు నిద్రపోయినా నాకు నిద్ర రాలేదు చాలాసేపు ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్న తరువాత మనసు తేలిక పడింది అప్పుడు


ప్రశాంతంగా నిద్రపోగలిగాను ఈ రోజు ఉదయం అమ్మ అన్నం వడ్డిస్తుంటే నేను అమ్మతో మాట్లాడిన విషయాలు వంటింట్లో వున్న నీవు విన్నావని తెలుసు అయితే అమ్మకు అలా చెపితే కానీ నిన్ను వూరికి పంపదు అందుకని అలా మాట్లాడవలసి వచ్చింది నేను ఆఫీసుకి వెళ్ళి శలవు పెట్టి మా ఫ్రెండ్ రాఘవ ఇంటికెళ్ళాను వాడు నాకు ప్రాణస్నేహితుడని ఒకమారు మన యింటికి వస్తే పరిచయం చేశాను గుర్తుంది కదా'డబ్బుందన్న గర్వమే లేదు వాడికి నేనంటే ప్రాణమిస్తాడు అందుకే వాడి వద్ద కెళ్ళాను ఆఫీసు నుండి వాడితో మన సమస్య గురించి చర్చించాను వాడేమన్నాడో తెలుసా శాంతీ?

ఒరే కాంత్! డబ్బు కేమి జీవితంలో ఎప్పుడైనా సంపాదించుకోవచ్చు మనసు విరిగితే అతికించలేమురా మా చెల్లా యెంతో సౌమ్యురాలనీ, గుణవతి అని నీవు నాతో చెప్పే దాన్ని బట్టి అర్థమౌతుంది అలాటి ఉత్తమురాలి మనసు డబ్బు మిషతో విరచరాదు మీ అమ్మగారి మాటలకు బాదపడి ఏ అఘాయిత్యమైనా చేసుకుంటే చివరికి బాధపడేది నీవే ఇలాటి కేసు లెన్ని చదవడం లేదు పేపర్లల్లో ఎన్ని వినడం లేదు? డబ్బు దేముంది ఈ రోజు వస్తుంది రేపు పోతుంది డబ్బు పోయినా సంపాదించుకోగలము గానీ మనిషి పోతే సంపాదించుకోలేము గదా! ఆ డబ్బేదో నీవు చెల్లాయి కివ్వు ఆమె పుట్టింటి వాళ్ళిచ్చినట్లుగా మీ అమ్మా వాళ్ళకిమ్మను ఇలా ఆమె నీ నుండి డబ్బు తీసుకోవడంలో భర్త దగ్గర అభిమాన పడడంలో అర్థం లేదని నీవు చెల్లాయికి చెప్పు ఇది నా సలహా మరి నీ యిష్టం అన్నాడు

వాడి మాటలకు నాకెంతో సంతోషమైంది ఎందుకంటే నిన్న రాత్రి నేను అనుకున్నదే వాడు నాతో చెప్పాడు అయిదు వేలూ వాడే ఇచ్చాడు నిదానంగా తీర్చమని ఇద్దరం కలిసి బ్యాంకుకు వెళ్ళి డబ్బు డ్రా చేసి ఇంటికెళ్ళి వచ్చేసరికి లేటైంది స్టేషన్లో నాన్నగారి ముందు నీకీ విషయాలన్నీ తెలిపేందుకు వీలుకాదని బండికి ఇంకా టైం వుండడంతో మీకు కనపడకుండా కూర్చుని ఈ వుత్తరం వ్రాస్తున్నా

శాంతీ! వూరికి వెళ్ళగానే జవాబు వ్రాస్తావుగా! ఉదయం నేను అమ్మతో మాట్లాడిన మాటలు విన్నప్పటి నుంచి నీవు నా మీద దురభిప్రాయం ఏర్పరచుకొని మథనపడుతుంటావు కదూ! ఈ ఉత్తరం చదివాక నీవు నన్నర్థం చేసుకుంటావనుకుంటాను అత్తగారికి బాగయ్యే దాకా అక్కడే వుండి వచ్చే ముందు మీ నాన్నగారికి ఈ డబ్బు ఇచ్చి విషయమంతా చెప్పి పిలుచుకునిరా అత్తగారికి ఎంత త్వరగా ఆరోగ్యం కుదుట పడుతుందా? నీవు ఎంత త్వరగా నా దగ్గరకు వస్తావా? అని ఆత్రుతతో

అనుక్షణం ఎదురు చూసే
నీ ప్రియమైన కాంత్




మరిచాను శాంతీ! మా ఫ్రెండ్ నా విషయమంతా విని నా ట్రాన్స్ఫర్ కోసం ట్రై చేస్తానన్నాడు వాడికి మా హెడ్డాఫీసులో కాస్త పలుకుబడి వుంది ట్రాన్స్ఫర్ వచ్చాక మన మిద్దరం హాయిగా వుండొచ్చు ఇక్కడ సొంత యిల్లు, పొలమూ వుంది కనుక అమ్మావాళ్ళు ఎలాగూ రారు ఏమంటావ్ శాంతీ? ఇప్పటికైనా ఉదయం నుండీ నీకు నా మీద కలిగిన కోపం పోయిందని వెంటనే ఉత్తరం వ్రాస్తావుగా? నీ వుత్తరం వచ్చేదాకా నా మనసు ప్రశాంతంగా వుండదు శాంతీ! మరి వుండనా!

నీ
కాంత్

ఆ ఉత్తరం చదివిన శాంతి మనసు ఆనందంతో పురివిప్పిన నెమలిలా నాట్యమాడింది ఆ వుత్తరాన్ని ఒకటికి పది మార్లు చదువుకుంది

అటు తల్లిదండ్రులను ఎదిరించి నొప్పించకుండా, ఇటు తను బాధ పడకుండా ఎంత మంచి నిర్ణయం తీసుకున్నారు? మీరు నాకు బగవంతుడిచ్చిన వరం" అని మనసులో అనుకుంటూ బక్తిగా, ప్రేమగా ఆ వుత్తరాన్ని కళ్ళ కద్దుకుని ముద్దు పెట్టుకుంది శాంతి

అంతవరకు మేఘా వృతమైన ఆకాశం మబ్బులన్నీ తేలిపోయి నిర్మలమైనట్లుగా వుంది ఆమె అంతరంగ మిప్పుడు కొద్దిక్షణాల క్రిందట శిశిరంలా మోడైందనుకున్న తన బ్రతుకున తిరిగి వసంతం వచ్చింది ఆనందంతో తేలిపోయే మనసుతో భర్తపైన ప్రేమానురాగాలు మరింతగా ముప్పిరి గొనగా సూట్కేసులో డబ్బున్న కవరు వేసి, కాగితం, కలం తీసుకుని, తాళం వేసి వుత్తరం వ్రాయడానికి వుపక్రమించింది శాంతి □